# కాలాతీత వ్యక్తులు

శ్రవ్య నాటిక

(పదేళ్ళక్రితం దీపావళినాటి సాయంత్రం. సుందరమ్మగారి ఇల్లు, ఆమె కూతురు రాధా, మేనకోడలు సూర్యకాంతం, డాబామీద ప్రమిదలు పేర్చి జ్యోతులు వెలిగిస్తున్నారు.)

రాధ: కాంతం, ఆ వరస అయిపోయిందా? అయితే ఇలారా, కిందికెళ్ళి నూనె నింపుకురా, అయిపోయింది.

కాంతం: ఇంకా నూనెందుకులేవే, ఆ ఉన్న ప్రమిదల్తో నాలుగుపక్కలా సర్దు. చూడు, ఆ ప్రకాశరావుగారి మేడ-రెండుగజాలకి ఓ ప్రమిద పెట్టారు.

రాధ: అబ్బ, తీసుకురావే, నువ్వూ నీ కూడి కానూ. సింగరాజు లింగరాజుకి చెల్లెలివి. కరవేపాకు చెట్టుమీద కాకి గూడు పెడితే, అది పడకొట్టి పంట పండమంటాడు వాడు. అలా ఉంది నీ వరస.

కాం: నేను మరి కదల్లేను బాబూ. వెధవ మెట్లు ఎక్కాదిగా కాళ్ళు అరిగిపోతున్నాయి.

రాధ: సుకుమారివే మరీనూ. పోనీలే, తలుపు దగ్గిరికెళ్ళి జానకిని కేకెయ్యి నూనెడబ్బా తెమ్మని.

కాం: అలా అన్నావు బాగుంది. (కూనిరాగం తీసినట్లు) జానకి, జనకస్య సుతా సీతా, రాఘవస్య విలాసినీ. (బిగ్గరగా) ఓ జానకీ, నూనె అయిపోయింది.

(డాబాక్రింద జట్కా ఆగిన చప్పుడు)

రాధ: ఒసే జట్కా ఆగినట్టుంది చూడూ, ఓహో! చిన్నన్నయ్య ఒచ్చాడే!

కాం: (ఆశ్చర్యంగా) ఆఁ, సుబ్బారావు బావా?...అవునేవ్. ఉండు కిందికెళ్ళి అత్తయ్యతో చెపుతాను. (పరుగెడుతుంది)

రాధ: ఇంక సరే. నీకు భూమీ ఆకాశం కనబడవ్. పద నేనూ వస్తాను, (క్షణం విరామం)

సుబ్బా: ఏయ్, అబ్బాయ్! అక్కడకాదు, అక్కడకాదు. సామానంతా అదిగో ఆ మూల పేర్చు. గణపతీ బండిలో ఏంమరిచిపోలేదుకదూ? ఓహో! కాంతం, ఏం రాధా అమ్మేదీ? ఓ, గణపతీ, బండివాడికి డబ్బులిచ్చెయ్.

రాధ: పెరట్లో ఉంది, చెపుతానుండు.

సు: కూర్చో గణపతీ. చూశావా, ఇదే మా యిల్లు. రాధ మా రెండో చెల్లెలు. కాంతం మామయ్య కూతురు. (దూరంనుంచి దగ్గరకు సమీపిస్తూ)

సుంద: ఏం నాయనా! అనుకోకుండా వచ్చావా? ఇందాకే అంటోంటి జానకి, దీపావళి పూటా నువ్వుకూడా ఉంటే బాగుండునని.

సు: అవునమ్మా. కాలేజీకి నాలుగురోజులు సెలవు పెట్టి వచ్చాను. అమ్మా అన్నట్టు, ఇతను మా స్నేహితుడు, గణపతి. సరదాగా దీపావళికి రమ్మన్నాను.

సుం: దానికేం నాయనా. నువ్వూ ఆనర్సే చదువుతున్నావా?

గణ: లేదండీ, లా చదువుతున్నాను.

సుం: అలాగా.

సు: అమ్మా, జానకేదీ?

గోరాశాస్త్రి

సుం: కాఫీ పెడుతోంది. లెండి మరి, స్నానాలుచెయ్యరూ? పెరట్లోకివెళ్ళండి. వేన్నీళ్లు కూడా కాగిఉన్నాయి. యీ వెర్రివాళ్ళు డాబా మీద దీపాలుపెట్టారో లేదో? ఏమిటో ఇవేళ ఏ పనీ తెమలడంలేదు.

జానకీ (బిగ్గరగా) జానకీ, (అనుకుంటూ వెళు తుంది.)

జానకి: ఏవమ్మా?

సుం: ఏరీ వీళ్ళు? దీపాలు అన్నిచోట్లా పెట్టారా?

జా: ఆ భయం అక్కరలేదు. రాధ పరుపుల మీదా, మంచాలమీదా దీపాలుపెట్టేసిఉంటుంది చూడు కావలిస్తే, ఇల్లంతా నూనే. వీళ్ళపనిగాదు గాని...

సుం: చిన్నన్నయ్యని చూశావా?

జా: ఏదీ బావ వచ్చాడనిచెప్పి తుర్రున పారి పోయింది కాంతం, అర్జంటుగా కాఫీ పెట్టమని ఆర్డరు వేసి- ఎవరో స్నేహితుణ్ణి తీసుకొచ్చా డటగా?

సుం: గణపతిట, లా చదువుతున్నాడట.

జా: మనవాడికి ఎక్కడికెళ్ళినా స్నేహితుల కేంకొదవ?

సుం: ఏదో పోనిద్దూ, వాడి సరదాలు వాడివి. చూశావా పెద్దవాడింకా రాలేదూ? పండుగపూట కూడా ఆఫీసు ఏమిటి, నా మొహం.

జా: పెద్దన్నయ్యని తలుచుకుంటే, నాకే మిటో భయంవేస్తుందమ్మా. కర్మ కాకపోతే, వాడికీ గుమాస్తా ఉద్యోగం ఏమిటి?

సుం: ఏమిటో జానకీ. వాడిసంగతే నాకు గుండెల్లో కుంపటిలాగా ఉంటుంది. చదువా, అలా అయింది. ఉద్యోగమా, యీ గుమాస్తాగిరీ.. సరేలే భగవంతుడే ఉన్నాడు అన్నిటికీ. మీ నాన్నపీడిమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నా రని.

రాధ: (పరిగెడుతూ వచ్చినట్టు) అమ్మా. అమ్మోయ్.

జా: ఎందుకే, ఎందుకలా అరుస్తావ్, తేలు కుట్టినట్టు.

సుం: రాధా పరిగెత్తడం తప్ప నీకు నడక రాదేమిటే?

రాధ: (బిగ్గరగా) చిన్నన్నయ్య కాఫీ తెమ్మ న్నాడు.

జా: ఇదిగో, రెండుగ్లాసుల్లో పోసి పట్టికెళ్ళు. కాలేజీలో చదువుకుంటున్నావేమో కొంచెం మేనర్సు నేర్చుకో. రాలి పడిపోకు.

రాధ: ఓహోహో. సుమతీశతకంలాగ మాటా డేవే. చదువు అయిపోయాక గరల్‌స్కూల్ టీచ రయిపోతావేమిటే కొంపతీసి? అమ్మో చురుకు తోందే కాఫీ. (రాగయుక్తంగా) "వాతాపి గణ పతిం భజే"- అమ్మా ఆయన ఉంగ్రాళ్లుకూడా అడిగితే ఏం చెప్పనే?

సుం: (విసుగ్గా) వెళ్ళవే. వింటాడు సుమా, బాగుండదు.

రాధ: (పాడుకుంటూ వెడుతుంది)

ప్రేమతో యీ కాఫీ ఎవరికే అని యడుగ
ఏమి చెప్పుదు వానికో మనోహర రాధ.

సుం: ఏమిటే దీని వాలకం. కొంపతీసి పిచ్చి దైపోదుకద?

జా: (అర్ద్రంగా) రాధంతా నాన్న పోలికే. యిరవై నాలుగు గంటలూ ఆడుతూ పాడుతూ కాలక్షేపంచేస్తుంది. నాన్నలాగే పుస్తకాలు, కవిత్వం, యీ పిచ్చి ఎక్కువ. అమ్మా రాధకి తొందరపడి పెళ్ళిగొడవ తలపెట్టకేం. దాన్ని హాయిగా చదువుకోనీ.

సుం: లేకపోతే నాకిప్పుడు అదే బెంగ. మీ నాన్న ఎప్పుడూ అదే అనేవారు. మీ పెళ్ళి ఊసు ఎవరెత్తినా ఆయన మండిపడేవారు. ఆ కోపమే మీ పినతండ్రికి ఇంకా. నాన్నపోయి నాలుగేళ్ళయింది. ఒక్కసారైనా చూచి వెళ్ళ లేదు. సంప్రదాయం అంటే అడుగుదాటని మనిషి, మీ పినతండ్రి. మీరంతా చదువుకోడం ఆయనకి సుతరాం యిష్టంలేదు.

జా: పోనీవే అమ్మా! అయినా చిన్నాన్న మీద కోపంలేదు నాకు. ఎవరి అభిప్రాయాలు వాళ్ళవి. ఇంతకూ మనిషికి జీవితంలో కావలసింది ఏమిటి? శాంతి. తృప్తి. తక్కినవి తాత్కాలి కాలు.

సుం: అది సరేలే. నాకుమాత్రం ఆయనమీద కోపమా? నేననేది మరేమీలేదు. ఆడపిల్లలయితే మాత్రం చదువుకుంటే ఏమని?

జా: తప్పకుండా చదువుకోవలసిందే, ఆసక్తి ఉంటే. ఇప్పుడు కాంతం ఉంది. దాని సంగతి ఏమంటావు? చదువుతోంది అనుకో. ఐనా దానికి పెళ్ళిచేస్తేనే ఎక్కువ సరిపడుతుంది. దాన్ని చూస్తే నాకలా అనిపిస్తుంది. మరి దానికి పెద్ద కోరికలూ, ఆశలూ ఏమీలేవు. దాని కోరికలన్నీ ఓ మొగుడూ సంసారం-పిల్లలూ, ఆ మొగ్గనే ఉన్నాయి. నాకు తెలుసు, అది చాలా సుఖమైన సంసారం గడుపుతుంది.

సుం: దానికేంవుందీ. ఎలాగా అనుకుంటున్నదే కద. పెద్దవాడికి కాంతం ఖాయమేగా.

జా: అలాగే. పాపం! నువ్వింకా పెరటి దారినే ఉన్నావ్.

సుం: అంటే?

జా: కాంత చిన్నన్నయ్యని పెళ్ళాడుతుంది చూడు.

సుం: అదేమిటే, వాడిచదువు ఇంకా పూర్తి కాలేదు. ఇప్పుడప్పుడే వాడికి పెళ్ళేమిటి? అదీ కాక కాంతాన్ని వాడు చేసుకోడు.

కాంత: (ప్రవేశిస్తూ) ఏవిటత్తయ్యా, కాంత అంటున్నావ్?

సుం: ఎక్కడికెళ్ళావు ఇంతసేపూ?

కాం: లక్ష్మీనరసమ్మగారింటికి. వాళ్ళ లక్ష్మీ వాళ్ళూ వచ్చారు. వాళ్ళ వేణు టపాకాయలు కాలుస్తున్నాడు. చూడ్డానికి వెళ్ళాను. వాళ్ళ ఇనస్పెక్టరుగారు దూలం అంత చుట్టకాలుస్తూ కుర్రాళ్ళచేత మతాబాలు కాల్పిస్తున్నారు... అవునూ ని. అత్తయ్యా పిండివంటలు ఏమిటే మిటి చేస్తున్నావ్? బావకూడా వచ్చాడుకదా.

సుం: నువ్వు చెప్పూ. ఏం చెయ్యమన్నావో?

రాధ: (దూరంనుంచి పాడుకుంటూ వస్తూ)

వ్యర్థమా స్వప్నాలు బావా.
మనవన్ని
క్షణికమా ప్రేమాలు కావా?
ఏవిటమ్మా చేయడం?

సుం: మా రాధ తల్లి నడవదు పరిగెడుతుంది. మాటాడదు, పాడుతుంది. ఎన్నాళ్లు రాధా, యీ చిన్నతనం?

రాధ: (పాడుతుంది) ప్రాణమే ఉన్నంత వరకూ, మూతపడు కడసారి కనురెప్పవరకూ?

జా: పిండివంటలే.

రాధ: ఓస్. అంతేనా, ఎంత సేపూ తిండిగోడవే మీకూ. అమ్మా ఒక్కసారి డాబా ఎక్కి చూడూ, ఊరంతా ఎలా వెయ్యిదీపాలతో వెలిగిపోతోందో! వీధుల్లో పిల్లల్ని చూడు. వాళ్ళ మొహాలు ఒక్కసారి చూడవే అమ్మా.

సుం: దీపావళినాడు ఊరు అందంగా ఉండదుటే మరీ.

కాం: కాదత్తయ్యా, కవిత్వం వెలిగిస్తూంది కూతురు.

సుం: ఏమో పెద్దదయాక, కవిత్వంలో పేరు తెచ్చుకుంటుందేమో. అవునుగాని చిన్నవాడు ఏం చేస్తున్నాడరా?

రాధ: ఏమో, చిన్నవాడూ దున్నవాడూనూ.

కాం: హాల్లో కారమ్స్ ఆడుకుంటున్నారు ఇద్దరూ.

రాధ: అదీ అలాగలా అడగవమ్మా, మేనకోడల్ని. సుబ్బారావు బావ మంచినీళ్లు తాగుతున్నాడు, సుబ్బారావు బావ స్నానం చేస్తున్నాడు, కారమ్సు ఆడుతున్నాడు, గడ్డి తింటున్నాడు- వాడు ఎప్పుడు ఏం చేస్తున్నాడో అడుగు కాంతాన్ని. పూసగుచ్చినట్టు చెపుతుంది.

కాం: (హేళనగా) సంతోషించారులే, తెలివికి. కట్టేయి గుర్రాన్ని.

సుం: ష్ ష్. ఊరికే గోల చెయ్యకండి. మీరంతా కాస్సేపు పొండి ఎక్కడికయినా. జానకీ ఏదీ చూడు, చెయ్యవలసిన పనులు కొంచెం చూడమ్మా, వాళ్ళతో ఏమిటి?

రా, కాం: (ఒక్కసారిగా) సరేలే, డాబా మీద మతాబాలు కాలుస్తాను. బతికించావు వడ్డించి మరీ పిలువు.

జా: అదిగో వాడి గొంతుకలాగే ఉంది. వచ్చినట్టుంది. (గట్టిగా కేకేస్తుంది) పెద్దన్నయ్యా. (దూరంనుంచి ఓయ్ వస్తున్నా అని వినబడుతుంది)

రామ్మా: ఏం జానకీ?

జా: ఇంత ఆలస్యమయిందేం, అన్నయ్యా?

సుం: పండుగపూటా ఇంత ఆలస్యం చేశావేం నాయనా?

జా: తప్పకుండా చదువుకోవలసిందే, ఆసక్తి ఉంటే. ఇప్పుడు కాంతం ఉంది. దాని సంగతి ఏమంటావు? చదువుతోంది అనుకో. ఐనా దానికి పెళ్ళిచేస్తేనే ఎక్కువ సరిపడుతుంది. దాన్ని చూస్తే నాకలా అనిపిస్తుంది. మరి దానికి పెద్ద కోరికలూ, ఆశలూ ఏమీలేవు. దాని కోరికలన్నీ ఓ మొగుడూ సంసారం-పిల్లలూ, ఆ మొగ్గనే ఉన్నాయి. నాకు తెలుసు, అవి చాలా సుఖమైన సంసారం గడుపుతుంది.

సుం: దానికేంవుందీ. ఎలాగా అనుకుంటున్నదే కద. పెద్దవాడికి కాంతం ఖాయమేగా.

జా: అలాగే. పాపం! నువ్వింకా పెరటి దారినే ఉన్నావ్.

సుం: అంటే?

జా: కాంత చిన్నన్నయ్యని పెళ్ళాడుతుంది చూడు.

సుం: అదేమిటే, వాడిచదువు ఇంకా పూర్తి కాలేదు. ఇప్పుడప్పుడే వాడికి పెళ్ళేమిటి? అదీ కాక కాంతాన్ని వాడు చేసుకోడు.

కాంత: (ప్రవేశిస్తూ) ఏవిటత్తయ్యా, కాంత అంటున్నావ్?

సుం: ఎక్కడికెళ్ళావు ఇంతసేపూ?

కాం: లక్ష్మీనరసమ్మగారింటికి. వాళ్ళ లక్ష్మి వాళ్లూ వచ్చారు. వాళ్ళ వేణు టపాకాయలు కాలుస్తున్నాడు. చూడ్డానికి వెళ్ళాను. వాళ్ళ ఇనస్పెక్టరుగారు దూలం అంత చుట్టకాలుస్తూ కుర్రాళ్ళచేత మతాబాలు కాల్పిస్తున్నారు... అవునూ ని. అత్తయ్యా పిండివంటలు ఏమిటే మిటి చేస్తున్నావ్? బావకూడా వచ్చాడుకదా.

సుం: నువ్వు చెప్పూ. ఏం చెయ్యమన్నావో?

రాధ: (దూరంనుంచి పాడుకుంటూ వస్తూ)

వ్యర్థమా స్వప్నాలు బావా.
మనవన్ని
క్షణికమా ప్రేమాలు కావా?
ఏవిటమ్మా చేయడం?

సుం: మా రాధ తల్లి నడవదు పరిగెడుతుంది. మాటాడదు, పాడుతుంది. ఎన్నాళ్లు రాధా, యీ చిన్నతనం?

రాధ: (పాడుతుంది) ప్రాణమే ఉన్నంత వరకూ, మూతపడు కడసారి కనురెప్పవరకూ?

జా: పిండివంటలే.

రాధ: ఓస్. అంతేనా, ఎంతసేపూ తిండిగోడవే మీకూ. అమ్మా ఒక్కసారి డాబా ఎక్కి చూడూ, ఊరంతా ఎలా వెయ్యిదీపాలతో వెలిగిపోతోందో! వీధుల్లో పిల్లల్ని చూడు. వాళ్ళ మొహాలు ఒక్కసారి చూడవే అమ్మా.

సుం: దీపావళినాడు ఊరు అందంగా ఉండదుటే మరీ.

కాం: కాదత్తయ్యా, కవిత్వం వెలిగిస్తూంది కూతురు.

సుం: ఏమో పెద్దదయ్యాక, కవిత్వంలో పేరు తెచ్చుకుంటుందేమో. అవునుగాని చిన్నవాడు ఏం చేస్తున్నాడరా?

రాధ: ఏమో, చిన్నవాడూ దున్నవాడూనూ.

కాం: హాల్లో కారమ్స్ ఆడుకుంటున్నారు ఇద్దరూ.

రాధ: అదీ అలాగలా అడగవమ్మా, మేనకోడల్ని. సుబ్బారావు బావ మంచినీళ్లు తాగుతున్నాడు, సుబ్బారావు బావ స్నానం చేస్తున్నాడు, కారమ్స్ ఆడుతున్నాడు, గడ్డి తింటున్నాడు- వాడు ఎప్పుడు ఏం చేస్తున్నాడో అడుగు కాంతాన్ని. పూసగుచ్చినట్టు చెపుతుంది.

కాం: (హేళనగా) సంతోషించారులే, తెలివికి. కట్టెయి గుర్రాన్ని.

సుం: ష్ ష్. ఊరికే గోల చెయ్యకండి. మీరంతా కాస్సేపు పోండి ఎక్కడికయినా. జానకీ ఏదీ చూడు, చెయ్యవలసిన పనులు కొంచెం చూడమ్మా, వాళ్ళతో ఏమిటి?

రా, కాం: (ఒక్కసారిగా) సరేలే, డాబా మీద మతాబాలు కాలుస్తాను. బతికించావు వడ్డించి మరీ పిలువు.

జా: అదిగో వాడి గొంతుకలాగే ఉంది. ఒచ్చినట్టుంది. (గట్టిగా కేకేస్తుంది) పెద్దన్నయ్యా. (దూరంనుంచి ఓయ్ ఒస్తున్నా అని వినబడుతుంది)

రామ్మా: ఏం జానకీ?

జా: ఇంత ఆలస్యమయిందేం, అన్నయ్యా?

సుం: పండుగపూటా ఇంత ఆలస్యంచేశావేం నాయనా?

రా: అబ్బే, ఆలస్యం ఏముందీ? ఇనస్పెక్టరు గారికి ఏవో కాగితాలు టైపు చేసి ఇచ్చాను, తరవాత బజారుకి వెళ్ళాను. నాలుగు చీరలు తెచ్చాను. జానకీ గదిలో పెట్టాను, కాస్త అమ్మకి చూపిస్తావా?

సుం: మళ్ళీ ఎందుకురా? పొద్దున్నే పిల్లలకి తెప్పించానే.

రా: ఊరికేనే. అన్నట్టు చిన్నవాడు ఒచ్చేడే. ఒస్తాడని తెలిస్తే ఒక పంచెల జత తెచ్చేవాడిని.

సుం: వాడసలు పంచలు కట్టుకోడు లెద్దూ, కొన్నా దండగే. వాడు ఊరుకుంటాడనా, నీ ఉద్దేశం? ఎలాగూ రేపు బజారుకి వెళ్ళి వాడికి కావలసిన వేవో కొనుక్కుంటాడు.

జా: నాలుగు చీరలూ ఎంతయాయి అన్నయ్యా?

రా: ముప్పయి రూపాయిలు.

జా: ఏవీ చూపించు.

రా: గదిలో టేబిలుమీద పెట్టాను. పద, చూద్దుగాని.

* * *

రా: ఇవిగో ఎలాగున్నాయి?

జా: బాగున్నాయి అన్నయ్యా, ముచ్చటైన అంచులు, అరువు తెచ్చావా? పొద్దున్న వెళ్ళినప్పుడు డబ్బు పట్టికెళ్ళినట్టు లేదే?

రా: లేదు ఇనస్పెక్టరుగారు ఇవాళ ఇచ్చారు జీతం. అది పెట్టి కొన్నాను. ఆయనకి రోజూ ఒక గంట కాగితాలు టైపు చేస్తున్నానుగా. నిన్నటికి నెల అయింది మొదలుపెట్టి.

జా: (ఉద్రేకంగా) ఏమిటో అన్నయ్యా. నిన్ను చూస్తే జాలివేస్తోంది. ఎందుకింత కష్టపడతావు? ఇప్పుడేమంత ఇబ్బంది పడడంలేదుగా, మనం?

రా: ఏమిటో జానకీ, ఏదో మార్గంలో కష్టపడి జీవితాన్ని ఒకదారికి తెచ్చుకోవాలి. పెద్ద చదువా చదువుకోలేకపోయాను, నాకంటె ఆడవాళ్లు మీరే నయం నువ్వు బియ్యే చదువుతున్నావు. రాధ ఇంటర్‌లోకి వచ్చింది. నేను చాలా పూర్వకాలం మనిషిని జానకీ. పరమేష్ఠి నుండి మన తరందాకా నిష్కళంకమైన జీవితాలు గడిపారు, మన తండ్రి తాతలు. ఇహపరాలు రెండూ సాధించారు. ఆశ్రితుల్నీ, స్నేహితుల్నీ ఆదరించారు. నాన్నసంగతి తెలుసుకో. ఎంత నిండైన జీవితం గడిపాడు? ఆ స్తోమతలో వెయ్యోవంతు నాకుందా? అప్పుడే పాతిక సంవత్సరాలు నిండాయి, ఏం సాధించినట్టు నేను. కాలచక్రం తిరిగిపోతుంది.

జా: ఏమిటో అన్నయ్యా. అలా అంటే నేను ఒప్పుకోను. ఇప్పుడు నీకేం లోటు గనక. మాకంటె తక్కువ చదివావనా? అంతమాత్రానికే నీకంటె పెద్దవాళ్లం అయిపోతామా? నాకు నమ్మకం ఉంది అన్నయ్యా, మనం అంతా ఆనందమయ జీవితమే గడుపుతాం. ఇవాళ ఇల్లు చూడు. ఎంత కోలాహలం ఉందో. ఇలాంటి దీపావళులు ఇంకా ఎన్నో వస్తాయి మనం-వాటికి వారసులం.

రా: అయితే మంచిదే. జానకీ నేనుకోరేదీ అదే.

(దూరాన్నించి కేక, ఏమర్రోయ్ మొగాళ్లు అంతా అన్నాలకి రండి, అని రాధ.)

* * *

(పది సంవత్సరాలు గడిచాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటి దీపావళి సాయంత్రం. అదే కుటుంబం. రామ్మూర్తి ఒక్కడూ గదిలో కూర్చుంటాడు.)

(యింటి ముందు జట్కా ఆగిన చప్పుడు)

జా: (యింట్లోకి వస్తూ) అన్నయ్యా.

రా: ఒచ్చావా? జానకీ. స్టేషనుకి వద్దామనుకున్నాను. కాని యిప్పుడే ఇంటికి వచ్చాను. తీరా నేను వచ్చేలోపున బండి వచ్చేస్తుందేమో అని భయపడి రాలేదు.

జా: దానికేంలే, బండి చేయించుకుని తిన్నగా వచ్చేశాను. అమ్మేదీ?

రా: వంటింట్లో ఉంది.

జా: కాంతం?

రా: కాంతం యివాళ పొద్దున్న బండికి వచ్చింది. పిల్లల్నిమాత్రం తీసుకురాలేదు.

జా: ఎక్కడ ఒదిలేసిందీ, పిల్లల్నీ?

రా: మావయ్యదగ్గిర. నీకు తెలీదా, కాంతం యిప్పుడిక్కడ ఉండడంలేదు. వాళ్ళ నాన్నదగ్గరకి వెళ్ళిపోయింది. దాని ఆరోగ్యం నానాటికీ చెడిపోయింది. పాపం చాలా చిక్కిపోయింది...

రాధా గణపతీ వచ్చారు తెలుసా. లోపలికి వెళ్లు (బిగ్గరగా) అమ్మా జానకి ఒచ్చింది.

జా: ఎందుకూ, నేనే వెళ్ళుతున్నాను.

(క్షణం విరామం)

సుం: జానకీ? నా తల్లే వచ్చావా? కులాసాగా ఉన్నావమ్మా?

జా: ఉన్నానమ్మా. వొంట్లో కులాసాగా ఉందా? మొన్న పెద్దన్నయ్య ఉత్తరం రాస్తూ నీకు గుండెదడ మళ్ళీ వస్తోందని రాశాడు.

సుం: ఏమిటో, ఎప్పుడూ ఉన్నదే లెస్తూ. అయితే ఎలా ఉంది నీ ఉద్యోగం?

జా: బాగానే ఉంది. ఏదో రోజులు గడుస్తున్నాయి. ఏరీ రాధా, కాంతం ఏరీ?

సుం: డాబామీదికి ప్రమిదలు పెట్టడానికి వెళ్ళారు. పిలవనా?

జా: నేనే వెళతాలే, చిన్నన్నయ్య యెలా ఉన్నాడు?

సుం: నీకు తెలియంది ఏముంది జానకీ? కిందటి మాటు ఒచ్చినప్పుడు చూశావుగా? అదే వరస. ఏమీ మార్పులేదు. నాలుగైదు రోజులకి ఓమారు ఇంటికి ఒస్తాడు. ఎక్కడుంటాడో తెలీదు. ఎక్కడ తింటాడో తెలీదు.

జా: ఏమయినా పనిచేస్తున్నాడా?

సుం: ఆఁ వాడి పనీ, నాపనీ, సినిమా హాల్లో పనిచేస్తున్నా నంటాడు; కాస్సేపు. వాడూ స్నేహితులూ కలిసి సినిమాకంపెనీ పెడుతున్నా మంటాడు కాస్సేపు. అడక్కు. ఒంటిమీద స్మారకం ఉంటేగా? ఏంచెయ్యను? నా ఆశలన్నీ చివరికి యిలా ఫలించాయి.

జా: రా, అన్నయ్యా కూర్చో.

రా: కూచుంటాలే. తమ్ముడు వస్తే బాగుండునని చూస్తున్నాను.

సుం: అర్జంటుగా వాడెందుకిప్పుడూ? యీ కార్తె శాంతి కూడా ఇంట్లో లేకుండా చెయ్యడానికా?

రా: దానికేంలే. మనకి మామూలయిపోయింది. జానకి కూడా వచ్చింది. రాధా, గణపతీ, కాంతం-అంతా మళ్ళీ కలుసుకున్నాం. మన వ్యవహారాలు కొంచెం మాటాడుకుంటే బాగుంటుందేమో అని—

సుం: చాదస్తం నీకు. ఎవరికి కావాలి నీ సంగతి? రోజులు మారిపోతాయి. కాయనా. జానకీ పోయి స్నానం చెయ్యి వేణ్ణీళ్ళు పెట్టనా?

జా: అక్కర్లేదమ్మా. నాకు చన్నీళ్ళే అలవాటు.

సుం: రేపు తలంటుకుందుగానిలే.

జా: ఎలాగ? తెల్లార కట్టబండిలో వెళిపోతున్నాను. సెలవులేదు. రేపు స్కూలుంది.

సుం: అయ్యో. నాలుగురోజులపాటునట్టింటో ఉంటావనుకున్నానే.

జా: నాకూ ఉండాలనేఉంది. ఏంచెయ్యను. మరి?...కాంతం, ఏం రాధా?

కాం: రా, ఇదిగో జానకీ ఎప్పుడొచ్చావు?

జా: సాయంత్రం పాసింజరులో. చాలా చిక్కిపోయావు కాంతం. చూస్తే భయంవేస్తోంది.

సుం: నయం, ఇంకాబలిసింది, సంతోషించు ఆఖరి పురిటినుంచీ అలాగే సిగలాగుకు వస్తోంది.

జా: ఏం రాధా? చూశావా కాంతం ఎలా అయిపోయిందో?

రాధ: చూశాను. ఎన్నింటికని బెంగ పెట్టుకోడం చెప్పు?

కాం: పోనిద్దురూ, జరిగేదేదో జరక్కతప్పదు. ఊరికే బెంగలు పెట్టుకు ఏం లాభం?

రాధ: పొద్దున్న బండికి ఒచ్చానా, ఇంకా వాడి దర్శనం కాలేదు నాకు. రాత్రయినా వస్తాడో రాడో.

జా: చిన్నన్నయ్యేనా?

రాధ: ఆఁ మళ్ళీ రేపే ప్రయాణం అంటున్నాడాయన.

సుం: ఏవిఁటీ రేపే ప్రయాణం అంటాడా? ఇంకా సరిగ్గా బండి దిగినట్టేలేదూ, అప్పుడే బయలుదేరడమా? ఆ మాత్రానికి ఎందుకొచ్చాడే?

రాధ: నన్నేం చెయ్యమంటావ్, చెప్పు? మూర్ఖుడికి ఎవరు నచ్చచెపుతారు?

సుం: ఏడీ ఎక్కడికి కెళ్ళాడు?

రాధ: సాయంత్రం అలా వెళ్లారు. కాఫీ తాగొస్తానని. మనం ఇచ్చిన కాఫీ నచ్చలేదట.

సుం: ఏం చెయ్యను?

జా: ఊరుకుందూ, మరీ పోకిళ్లు పోతాడూ.

ఉన్న పాటి ఇస్తారు. బాగులేకపోతే ఉరెట్టుకో మను—స్నానంచేసి వస్తాను.

సుం: కానిద్దూ, స్వల్ప విషయాలూ, స్వల్ప బుద్ధులున్నూ. కాఫీ బాగులేదన్నంతమాత్రాన నేను తప్పుపడతానా? ఆ మాటకొస్తే నేనే చెపుతాను బాగులేదని. కాని దానికంత హేళనగా అనడం దేనికని?

రా: ఇంకా రాలేదేం రాధా గణపతీ?

రాధ: ఏ మోమరి. ఎప్పుడొస్తే ఏం ముగిలింది లెద్దూ సణుగుడు లేకుండా ఇల్లు హాయిగావుంది.

కాం: దీపావళిపూటా పిల్లలు ఏం చేస్తున్నారో? మనస్సంతా అక్కడే ఉంది.

రా: తెలివితక్కువ పనిచేశావ్. వాళ్ళని కూడా తీసుకురావలసింది.

కాం: ఒక్కరోజు విషయానికి ఎందుకీ రైలు ఖర్చులని మానేశాను.

రాధ: అప్పటికీ ఇప్పటికీ ఒక్కలా ఉంది, నీ పిసినారితనం.

కాం: కాని తేడా ఉంది రాధా. అప్పుడు అవసరంలేదు. ఇప్పుడు తప్పనిసరి.

సుం: చివరికి ఇలా అయింది పరిస్థితి. కలలో కూడా అనుకోలేదు. రాధ తలుపు చప్పుడవుతున్నట్లుంది చూడు.

రాధ: వెళతాను.

సు: అమ్మా!

సుం: ఒచ్చావా నాయనా. ఇల్లు మళ్ళీ జ్ఞాపకం వచ్చిందా?

సు: ఇవాళ దీపావళికదూ? ఎక్కడున్నా సరే, దీపావళికి ఇంటికి ఒచ్చితీరాలి. వీళ్ళంతా ఎప్పుడొచ్చారు? ఏం కాంతం, కోపంపోయిందా, నామీద. రాధా గణపతిగాడేడీ? ఎలా ఉంది వాడి వాలకం?

రాధ: అలాగే ఉంది.

సు: మొత్తం జనానా ఎంత ఇప్పుడు?

రాధ: నాతో కలిపి నలుగురు. యీ మధ్య తమ్ముడితో ఆస్తి పంచేసుకున్నారు కూడా.

సుం: ఎలా ఉండగలుగుతున్నావ్ రాధా, ఆ యింట్లో?

రాధ: ఏం చెయ్యమంటావో చెప్పు?

సు: లెంపకాయకొట్టి లేచిరా.

రాధ: ఒస్తే, ఒచ్చి ఏంచెయ్యడం?

సు: ఏం చెయ్యడం? పెళ్ళికి పూర్వం ఏం చేశావు? మాతోపాటే ఉంటావు.

రాధ: ఇప్పటి పరిస్థితులు వేరు. అదీకాక ఏమిటో అన్నయ్యా, నాకిప్పుడన్నీ ఒక్కలాగే కనబడుతున్నాయి. ఏమిటి ఈ జీవితానికి అర్థం? మొదట్లో ఆయన చర్యలన్నీ చూసి బాధపడేదాన్ని. క్రమంగా లోకాన్ని చూసినకొద్దీ అందరూ అంతేననిపిస్తోంది... ఇన్ని కబుర్లు చెపుతున్నావ్. చూడు ఆ కాంతాన్ని. పూర్వపు కాంతాన్ని జ్ఞాపకంతెచ్చుకో. ఏదారికి తీసుకొచ్చావ్ దాన్ని? ఏం సుఖపెట్టావ్? అందరూ అంతే. మీరంతా ఒకబడిలో చదువుకున్నవాళ్ళే.

జా: (ప్రవేశిస్తూ) ఏమిటి రాధా బళ్ళో చదువుకోడం? ఏం చిన్నన్నయ్యా బాగున్నావా?

సు: ఆహా సమస్త మానవజాతిలాగే నేనూ బాగున్నాను. ఎప్పుడొచ్చావ్?

జా: సాయంత్రం బండిలో.

సు: ఎలా ఉంది, పంతులమ్మ ఉద్యోగం?

జా: నా ఉద్యోగం మాటకేంగాని, ముందు నీ సంగతిచెప్పు ప్రస్తుతం ఏం చేస్తున్నట్టు?

సు: ఏం చెయ్యాలి? అందరూ ఏం చేస్తున్నారు? స్వరాజ్యం వచ్చేసిందిగా? హాయిగా విశ్రాంతి తీసుకుంటున్నాను.

కాం: పాపం, ఎంత కష్టపడ్డారో స్వరాజ్యం కోసం. మీరు కాబట్టి దాన్ని ఒక్కచెయ్యిమీద అలా సాధించారు.

(దూరంనించి రాధా అని పిలుపు)

రాధ: అదుగో, వచ్చారు. తలుపు వేసుందా? (గట్టిగా) వొస్తున్నాను.

... ... ... ... ...

రాధ: నాకు తెలీదు. ఇంకా పొద్దున్న బండిలో దిగాం. చూశావా అమ్మా, రాత్రి పదకొండు గంటల బండికి ప్రయాణంట.

సుం: అవునోయ్ గణపతీ?

గ: అవునండీ. అర్జంటు పనులున్నాయి వెళ్ళాలి...ఓ, అందరూ వచ్చారే సుబ్బారావ్, జానకీ, ఎప్పుడొచ్చావ్ జానకీ?

జా: సాయంత్రం బండిలో (విసుగ్గా) ఇంకె

వరన్నా ఉన్నారా, అడగండి ఇప్పుడే చెప్పేస్తాను.

గ: లేకపోతే ఒక అట్టమీద రాసి వేలాడదీసుకో. అంత విసుగుదల ఉన్నవాళ్లు బాగుపడరు. ఓర్మి ఉండాలి.

జా: సరేలే. నా బాగును గురించి అంత చింతన ఉన్నందుకు థాంక్స్.

సుం: పోనిద్దూ జానకీ. అయితే గణపతీ, నువ్వు నిజంగా వెళ్ళాలా?

గ: మీ ఉద్దేశం, నేను అబద్ధమాడుతున్నాననా?

కాం: హరిశ్చంద్రుడికీ జయ్.

సుం: ష్. ఉండవే. పోనీ అమ్మాయిని ఉంచి నువ్వు వెళ్లు. అది నాలుగురోజులుండి వస్తుంది.

గ: కుదరదు.

సుం: అంటే.

గ: అంటే, అంతే. ఇక్కడుంటే దానికి సదుపాయం లేదు.

రాధ: మహారాజులా ఉంటుంది. తల్లీతోడూ దగ్గిర సదుపాయము లేకపోవడం ఏమిటి? అలాంటి కుంటిసాకులు చెప్పక మీ కిష్టంలేదని చెప్పండి. సూటిగా సవ్యంగా?

గ: (కోప కంఠంతో) ఇష్టంలేదు సరా?

సుం: బాగుందోయ్ చాలా బాగుంది. నీలాంటి భర్తలు యీ కాలంలో లేరనుకుంటున్నాను.

గ: అన్నిరకాలవాళ్ళూ ఎప్పుడూ ఉన్నారు.

జా: అవునవును నిన్ను చూస్తేనే తెలుస్తోంది.

గ: సరే. మీతో ఘర్షణ నా కనవసరం. రాధా, పెట్టెసర్దు, పోదాం. అన్నట్టు మీరంతా భోజనాలుచెయ్యండి నేనొక స్నేహితుడింట్లో భోంచేసి వచ్చాను.

కాం: అదీ ఓ ఉపకారమే, యీ రేషన్ రోజుల్లో.

సుం: నాయనా! గణపతీ. పదిమందిలో పెద్దమనిషినని తిరుగుతున్నావ్, పత్రికలు పెట్టి లోకం మరమ్మత్తుకు పూనుకున్నావ్...యేదో పెద్దదాన్ని ఏభై ఏళ్లు గడిచాయి. నీకు రెండు ముక్కలు చెబుతాను వింటావూ?

గ: చెప్పండి వినడానికేమీ అభ్యంతరంలేదు.

సుం: కొంచెం జాగ్రత్తగా విను. ప్రస్తుతం మా సంసార స్థితి ఏమీ బాగులేదు. ఇంటిమీద బోలెడంత అప్పు చేశాం. వాళ్ళు తొందర చేస్తున్నారు. ఈ నెలాఖరులోగా ఓర్చకపోతే కోర్టుకి వెళతారట. కోర్టుకి వెళ్ళి ఏంలాభం? దీనికి ఒక్కటే సాధనం ఉంది. ఇల్లు అమ్మేసి బాకీ తీర్చాలి. అప్పుడు అద్దెకొంపల్లో తలదాచుకోవాలి. చూశావా బతికినన్నాళ్లూ మానుషంగా బతికాను. రత్నాల్లాంటి పిల్లలు. కాని కాలచక్రం అడ్డంగా తిరిగింది...ముప్పై ఆయిదు సంవత్సరాలు యీ యింట్లో గడిపాను...ఇప్పుడు ఎలా విడిచివెళ్ళను.

గ. దీనికి నేను చెయ్యవలసింది ఏముంది?

సుం: ఉంది.అదీ ఏమంత కష్టసాధ్యం కాదు. నేను అడిగేది దానం కూడా కాదు. ఇల్లు నీకే అమ్మేస్తాను. కొనుక్కో. నేను బతికున్నన్నాళ్ళు మాత్రం నన్ను ఇందులో ఉండనియ్యి. అద్దె తీసుకో. అంతే నేను కోరేది.

గ: ప్రస్తుతం నాదగ్గిర డబ్బులేదు.

రాధ: డబ్బులేదు అనకండి. సంకల్పం లేదు. అంతే రోజుకో అనాధ బాలికకి ఆశ్రయం యిస్తున్నారు. ఆమాత్రం చెయ్యకపోయిందా మా అమ్మ.

గ: (ఉద్వేగంతో) రాధా అనవసరమయిన విషయాలు తీసుకురాకు. తరవాత నువ్వే విచారిస్తావు.

రాధ: ఏమీ విచారించను. అందుకూడా శక్తిలేదు.

గ: సరేలే. (సుందరమ్మని ఉద్దేశించి) అత్తగారూ. మీరు నన్నేమీ మొహమాట పెట్టకండి. లాభంలేదు. అదీకాక, యీ రోజుల్లో యిలాటి మమకారా లేమిటి నా మొహం?

మనిషికీ మనిషికీ మధ్యే గోడలు లేస్తున్నాయి. ఇంటిమీద ప్రేమ ఏమిటి? అవన్నీ పురాతన భావాలు. ఏ ఇల్లయినా ఒకటే. ప్రపంచంలో అందరూ స్వంత యిళ్ళల్లోనే కాపురం చేస్తున్నారా?

సుం: (పౌరుషంతో) అంచేత?

గ: ఇల్లు నిలబెట్టుకోవటం చాతకానప్పుడు ఒదిలెయ్యవలసిందే. నన్ను పట్టుకు దేవుల్లాడి ఏం

లాభం? అతిరథుల్లాంటి ఇద్దరు కొడుకులున్నారు ఉద్యోగంచేసే కూతురుంది.

రాధ: చాల్లెండి.ఎవరితో మాటాడుతున్నారో కొంచెం గమనించుకోండి.

గ: బాగా తెలుసు. నీ కిందాకే చెప్పాను. తరవాత ఏడ్చి లాభంలేదు.

జా: ఎందుకు ఏడవడం? నీలాంటి పశువుని పెళ్లాడినందుకా?

సుం: (హడలిపోయి) జానకీ.

జా: (నిశ్చలంగా ధైర్యంగా) నువ్వు ఉండమ్మా. వ్యవహారం మరీ మితిమీరిపోతుంది. (గణపతిని ఉద్దేశించి) నువ్వన్నది నిజం-ఏడవద్దూ, అందరం ఏడవాలి. నీలాంటి అభాజనుణ్ణి ఇంట్లో ప్రవేశపెట్టినందుకు. నీకే ఇంగితజ్ఞానం ఉంటే, జ్ఞాపకం తెచ్చుకో, పదేళ్ళక్రితం మా యింట్లో ఎలా అడుగుపెట్టావో? మా కెవరికీ తెలియలేదు. నాన్నే బతికుంటేనా నీలాంటివాణ్ణి గుమ్మంలో అడుగు పెట్టనిచ్చేవాడా? నీలాంటి నీచుణ్ణి కపటం ఎరగని అమ్మ నమ్మింది. సాటి కులంవాడవనీ, చదువు వెలిగిస్తున్నావనీ, ఆదరించింది-నీ తుచ్ఛమైన డబ్బు చూసి కాదు. అంతఃపుర ద్రోహివని తెలుసుకోలేకపోయాం. అమాయకురాలు, ముని కన్యలాంటి పిల్ల మనస్సు వశపర్చుకున్నావు. ఏం చేశావు దాన్ని? చూడు యినప మరలో పెట్టి తిప్పేశావు. దాని కళ్ళల్లో కాంతే పోయింది. ఆత్మవిశ్వాసమే నశించింది. దేవతని పెళ్లాడేనని అనుకుంది. పాపం! సీతాకోకచిలకల్ని వేటాడే మహానుభావుడవని తెలుసుకోలేకపోయింది. అభిజాత్యానికి పడి ఏడుస్తోంది. చెప్పుకోలేని బాధ. ఇంకా ఏం విచారిస్తుంది? దానికే ఇకనైనా తెలివొస్తే, ఇక నీతో రాదు.

గ: అయిపోయిందా ఉపన్యాసం?

జా: ఆఁ ఏంచేస్తావ్?

గ: రాధా. విన్నావుకదా? ఇక ఒక క్షణం యీ ఇంట్లో ఉండను. ఆలోచించుకో వస్తావా?

రాధ: మీరు వెళ్ళండి.

గ: సరే ఎప్పటికీ ఇక్కడేఉండు. నా డబ్బు ఒక్కదమ్మిడీ చూడవు ఇంక నువ్వు.

రాధ: అక్కర్లేదు.

గ: సరే నాకేం విచారంలేదు వెళతాను.

(క్షణం విరామం)

సుం: ఏమిటి జానకీ, యీ ఉపద్రవం?

జా: ఏమీ ఉపద్రవంలేదు.నువ్వూరికే కంగారు పడకు. ఆశలన్నీ కూలిపోయాక కూడా, ఇంకా ఏవిటమ్మా విచారిస్తావు? అదుగో చూడు నీ ముద్దులకొడుకు. ఎన్ని కలలు కన్నావు వాడిని గురించి? చివరికి ఏమయాడు? లోకం మరమ్మత్తు చేస్తానని బయలుదేరి చదువు తగలెట్టుకున్నాడు. డబ్బున్న స్నేహితుణ్ణి సంపాదించానని మురిసిపోయాడు. చెల్లెల్ని తీసికెళ్ళి వాడికి పెళ్ళిచేశాడు.

సు: నామీద ఏడ్చి ఏంలాభం? అది యిష్టపడి పెళ్ళాడాక.

సుం: ఎందుకు జానకీ అవన్నీ కెలకడం? ఇవాళ దీపావళి. మీ నాన్నకి యిష్టమైన పండుగ. ఇంట్లో ఒకరిమొహానా సంతోషంలేదు.

జా: సంతోషం జీవితంలోనే లేదు. మొహాల్లో ఎక్కణ్ణించి వస్తుంది? అయితే చిన్నన్నయ్యా, ముందుదారి ఏమిటి ఆలోచించావు?

సు: అదొక్కటే నన్ను, నాకు నేనే సమస్య ఐపోయాను. అసలు మన కష్టాలన్నిటికీ మూలం ఆర్థిక సమస్య, డబ్బులేదు. సంపాదించే శక్తిలేదు. అందుచేతే ఒకళ్ళని ఒకళ్ళ ఇలా గిల్లుకుంటున్నాం. ఇంకో రహస్యం తెలుసా నీకు? కూలిపోతున్న ఒక తరహా నాగరికతకి చెందినవాళ్ళం మనం. మన తరం యిలా కష్టపడవలసిందే.

జా: మన మనస్సులో జబ్బుకి నాగరికత ఏం చేసింది? ఇల్లు చక్కపెట్టుకోలేని వాడివి, లోకం మరమ్మత్తు చేద్దామని బయలుదేరావు. ఆలోచించావా ఎప్పుడయినా? చివరికి లోకమూ నిన్ను అంగీకరించలేదు. ఆప్తులకీ పనికిరాకుండాపోయావు.

సు: దీన్నే సంధియుగం అంటారు. ఒస్తాను కాంతాన్నీ, పిల్లల్నీ చూసుకో.

కాం: మీ అపారమైన ప్రేమకి కృతజ్ఞురాలిని.

జా: పెద్దన్నయ్య ఏడీ?

రాధ: గదిలో ఉన్నాడు.

జా: (ప్రవేశిస్తూ) అన్నయ్యా .. అన్నయ్యా. ఏం చేస్తున్నావు గదిలో?

రా: కిటికీనుంచి నక్షత్రాల్ని చూస్తున్నాను. నక్షత్రాలు మనని ఎప్పుడూ కోప్పడవు భయపెట్టవు. జానకీ పది సంవత్సరాలక్రితం ఇలాటి

దీపావళులు ఎన్నో వస్తాయన్నావు? జ్ఞాపకం ఉందా?

జా: ఉంది.

రా: అప్పుడు రాధ నవ్వులపిల్ల, పాటలపిల్ల, ఇప్పుడు? భర్త వదిలేసిన దురదృష్టవంతురాలు. కాంతం అప్పుడు బంతిలాగ ఎగిరేది యిప్పుడు? జబ్బుతో బాధపడుతోంది. భర్త ఆదరించడు, పిల్లలు. చూశావా, కాలచక్రం ఎలాతిరుగుతోందో?

జా: భయంలేదన్నయ్యా.

రా: నిజం. ఈ పదేళ్ళలోనూ నేను నేర్చుకున్నది అదే. నాకు యింకా యీలోకం బోధపడలేదు. కాని ఒక్కటే బోధపడింది. ఎవర్నయితే ఎక్కువగా ప్రేమిస్తామో, వాళ్ళే ఎక్కువదుఃఖాన్ని కలగజేస్తారు...అన్నట్లు జానకీ, ఇవాళ దీపావళి. నాలుగు జాకెట్టుగుడ్డలు తీసుకొచ్చాను. టేబిలుమీద పెట్టాను చూడు.

జా: (దుఃఖందిగమింగుతున్నట్లు) అన్నయ్యా.

రాధ: ఏం జానకీ?

జా: వచ్చేజన్మ అంటూఉంటే, నీతోబుట్టువుగానే పుడతాను. కాంతం ఎంత దురదృష్టవంతురాలు!

రాము: మనం అంతా ఉండగా దానికేం లోటూ?

జా: నిజం అన్నయ్యా. దానికేకాదు. నువ్వు ఉన్నన్నాళ్ళూ మాకెవ్వరికీ లోటులేదు.

* * *

[పది సంవత్సరాలక్రితం రాధ కేకవేస్తాంటే అంతా వింటారు. ఏమర్రోయ్ మొగాళ్లు. అంతా అన్నాలకి రండి.]

రా: అదిగో రాధ పిలుస్తోంది. పద జానకీ.

జా: మీరంతా ముందు భోంచెయ్యండి. మేం తరవాత. అమ్మా, పెద్దన్నయ్య చీరలు తెచ్చాడు అందరికీ చాలా బాగున్నాయి. అందమైన అంచులు.

సుం: రండి త్వరగా అన్నాలకి రండి.

సు: ఇదిగో వచ్చేశాం. రావోయ్ గణపతీ.

సుం: కూర్చో నాయనా. మొహమాటపడకు

గ: లేదండీ.

సుం: నువ్వూ మాపిల్లల్లో ఒకడిలాగే. కూర్చో అలా కూర్చోండి రాధా-కాంతం.

రాధ: మేం తరవాత భోంచేస్తాం.

సు: అయితేనేం. కూర్చోడానికేం? మేం భోంచేస్తుంటాం మీరు కబుర్లు చెప్పండి.

రాధ: అబ్బోస్ ఏవింస్తావ్ కబుర్లుచెబితే?

గ: యీమేనా పాటపాడుత?

సుం: అవున్నాయినా పాటంటే చెవికోసుకొంటుంది.

గ: చాలాబాగ పాడుతున్నారు. మీదిచాలా సరదా అయిన కుటుంబం. నువ్వుచాలా అదృష్టవంతుడివి సుబ్బారావు.

సు: ఇవంతా మానాన్న ట్రెయినింగ్. అప్పుడింకెంత కోలాహలంగా ఉండేది ఇల్లు!

గ: నాకు జ్ఞానం రాకపూర్వమే నాన్న పోయాడు. అమ్మా నేనూ- తమ్ముడూ ఇంట్లో దెబ్బలాటలేని రోజుండదు. మా సంసారంలో ప్రేమలకీ అభిమానాలకీ నేను నోచుకోలేను.

సుం: పోనీలే నాయనా పెళ్ళిచేసుకున్నాక పెళ్ళాం సుఖపెడుతుందిలే.

రాధ: ఏవిటి నీ గ్యారంటీ మధ్య?

సు: (నవ్వుతూ) బాగా చెప్పారండీ.

సుం: మా రాధ తల్లి అందుకే పెళ్ళేమానేస్తానంటుంది.

రాధ: అనడవేంటి చస్తే పెళ్ళాడను.

సు: ఏం చేస్తావ్ మరి?

రాధ: ఆడతాను, పాడతాను, డ్యాన్సు చేస్తాను. ఏదోచేస్తాను.

సుం: పోనీలే మీనాన్న చదువు నీకువంట పట్టింది.

గ: యిలాంటి భోజనంచేసి చాలా రోజులయింది. సుబ్బారావ్ ఆమాటకొస్తే యిందాకటి కాఫీ అద్భుతంగా ఉంది.

రాధ: కాఫీ అద్భుతంగా ఉండేమిటి నా మొహం. అదేమైనా కథా? సినిమానా? రుచిగా ఉంది అనండి.

సు: ఓహో ఓహో యీమధ్య వ్యాకరణ పండితురాలవయిపోయేవేవిటి?

గ: మీఅన్నయ్యగారు ఏంచేస్తుంటారుసుబ్బారావ్?

సు: మాఅన్నయ్యా ఒకపెరిస్‌లో క్లార్కుగా ఉన్నాడు.

గ: మనం అనుకున్నట్టు పత్రిక పెడితే, మీ అన్నయ్యనికూడా తీసికెళదాం.

సుం: పత్రికేమిట్రా నాయనా?

సు: మా గణపతి కొంచెం కవిత్వం వెలిగిస్తాడులే. కథలూ అవీ రాస్తాడు. కొంచెం సంఘ సంస్కర్త కూడాను. యీ లోకం ఏమీ బాగు లేదనీ, బూజులన్నీ దులిపి శుభ్రంగా నీళ్లుపోసి కడగాలనీ అంటూంటాడు. వీటికోసం ఓ పత్రిక పెడతాడట, చదువు పూర్తయాక.

రాధ: చిన్నన్నయ్యా, నువ్వు కన్యాశుల్కం చదివావా?

సుం: ఆ గొడవెందుకే ఇప్పుడూ?

రాధ: ఊరికేనే. చదివాడేమో అనీ.

గ: గిరీశం కోతలా గున్నాయని ఆవిడ ఉద్దేశం... మీవాడు దీపావళికి ఇంటికి వెళ్ళాలని ఒకటే పట్టుపట్టాడండీ. ఎక్కడున్నా ప్రతీ దీపావళికీ ఇంటికి వెళ్ళాలట. ఇంట్లో దీపాల్నీ మిమ్మల్నీ చూస్తేగాని తోచదన్నాడు.

సుం: మా కుటుంబంలో దీపావళి చాలా ముఖ్యమైన పండుగ.

గ: యిలాంటి సంప్రదాయాలే జీవితానికి శోభనిస్తాయండీ. ఇంత అందమైన ఇల్లు, సంతోషంగా మెలిసే మనుషులూ, పెట్టిపుట్టాలి దేనికయినా.

సు: రాధా! అన్నట్టు భోజనాలయాక ఏం చేద్దాం? కాంతం ఏం చేస్తోంది?

రాధ: నారింజ చెట్టెక్కి మతాబాలు కాలుస్తోంది.

సు: పిలువ్. హాల్లో పేకాటకి సరంజాం అంతా సిద్ధంచెయ్యి. అన్నయ్యా! నువ్వుకూడా ఆడతావా?

రా: నన్ను వదిలెయ్. నాకు వేరే పనుంది.

సు: సరే.

సుం: రాధా! జానకిని పిలువ్.

... ... ... ...

జా: అన్నయ్యా!

రా: ఏం జానకీ?

జా: ఏం చేస్తున్నావు గదిలో.

రా: ఏమీలేదూ. కిటికీలోంచి నక్షత్రాల్ని చూస్తున్నాను.

జా: చిన్నన్నయ్య వచ్చి యిల్లు ఎంత కోలాహలం చేశాడో చూశావా? చాలా ఆనందంగా లేదూ యీ రాత్రి? అన్నయ్యా నాకనిపిస్తుందీ, చిన్నన్నయ్య ఉన్నన్నాళ్ళు మనం అంతా ఇలాగే ఆనందంగా ఉంటామని. యీ రాత్రి నాన్నే ఉంటేనా...

(ఆడాళ్ళంతా భోజనాలకి రండోయ్ అని కేక)

అదిగో రాధ పిలుస్తోంది. భోజనాని పోతాను. యిప్పటి రాధనిచూస్తే నాన్న ఎంత సంతోషించేవాడు మళ్ళీ నాన్న అంతటిది అవుతుంది రాధ!

(ఆలిండియా రేడియో ప్రసారితం)

(జె. బి. ప్రీస్ట్లీ వ్రాసిన "Time and the Conways" నాటికకూ యీ నాటికకూ పోలిక ఒక్క సంవిధానంలో మాత్రమే.)

పాత్రుడుగారి

బాలసంజీవిని

(Regd.,)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19 దక్షిణ మాడవీధి-మైలాపూరు మదరాసు-4. ఫోన్ నెం. 85254

బ్రాంచి:-7, సారంగపాణికోవిల తూర్పువీధి కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరుకును.

Source: Press Academy Website, Telugu Swatantra Patrika, Mar 1954

**Disclaimer:** This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan
http://www.maganti.org/